అక్షింతలతో వచ్చిన వారికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న భక్తులు

అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర

బెజ్జూర్, డిసెంబర్ 27 : శ్రీరాముడి జన్మ స్థలమైన అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో బుధవారం భక్తులు మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. పవిత్ర అక్షింతలను ఇంటింటా పంచే ముందు మండల కేంద్రంలోని ఆలయ సముదాయం నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా ఈ శోభా యాత్రను నిర్వహించారు. శోభా యాత్రగా వస్తున్న అక్షింతలకు వీధుల్లో భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. వచ్చే నెల ఒకటో తేది నుంచి ప్రతి ఇంటికి అక్షింతలను అందించనున్నట్లు హైందవ పెద్దలు తెలిపారు. ఈ శోభా యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కాగజ్‌నగర్, డిసెంబర్ 27: సమగ్ర శిక్ష, కేజీబీవీ, సీఆర్టీ, స్పెషల్ ఆఫీసర్, మండల వనరుల కేంద్రంలోని ఎంఐఎస్, సీసీవో, ఐఈఆర్టీల నవంబర్ నెల వేతనాలు వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎటూకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆడె ప్రకాశ్ గురువారం కోరారు. సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు.

మోడల్ స్కూల్‌లో జంతు శాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 27: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జంతు శాస్త్రం (జువాలజీ) బోధించడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో జంతు శాస్త్రం బోధించుటకు ఆసక్తి గలవారు గురువారం ఉదయం 11 గంటలకు ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులతో డెమోకు హాజరు కావాలని సూచించారు. జువాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని, బీఈడీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, వేతనం గరిష్టంగా నెలకు రూ.18,200 ఉంటుందని తెలిపారు.

మంత్రికి మున్సిపల్ కార్మికుల వినతి

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 27: మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బుధవారం ఉదయం మంచిర్యాలలోని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసానికి వచ్చిన మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు మాడుగుల నవీన్, నాయకులు సత్తయ్య, రాయలింగు, కోకిల సది, అశోక్, భూమేశ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 27 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న వృద్ధులకు మంచిర్యాల ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు దవాఖానలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ వద్ద ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 27: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పోషమల్లు, మాడుగుల శంకర్, యాదగిరి, అప్పారావు, మోతె శేఖర్, గద్దల శంకర్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులతో పాఠశాల చైర్మన్ శ్రీధర్

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 27: సీసీసీ నస్పూర్ సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు 24న పెద్దపల్లిలో రాష్ట్ర స్థాయి కరాటే కుంగ్ ఫూ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. టీం కటాస్ విభాగంలో అమిత్, రుషితేవర్మ, వినూత్నలు ప్రథమ స్థానంలో విజయం సాధించగా, శ్రీవాత్సవ్, రిత్విక్, సమాన్వి ద్వితీయ స్థానాల్లో, సాత్విక్, సాయిఉజ్వల్, రిషిత తృతీయ స్థానాల్లో గెలుపొందారు. వీరిని పాఠశాల చైర్మన్ శ్రీధర్, క్యాంపస్ ఇన్‌చార్జి నరేశ్, కరాటే మాస్టర్ రంగ రమేశ్ అభినందించారు.

వనవాసీ కల్యాణ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

బెల్లంపల్లి, డిసెంబర్ 27: రాంజీ గోండు విద్యార్థి నిలయంలో మంగళవారం రాత్రి బాలా సాహెబ్ దేశ్‌పాండే జన్మదినాన్ని పురస్కరించుకుని వనవాసీ కల్యాణ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాంజీ గోండు విద్యార్థి నిలయం అధ్యక్షుడు కొడిప్యాక విద్యాసాగర్, కోశాధికారి సూరం లక్ష్మీనారాయణ, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, దామెర కుమారస్వామి, సరస్వతీ విద్యాపీఠం మంచిర్యాల విభాగ్ అకాడమీ ఇన్‌చార్జి పూదరి సత్యనారాయణ, శిశుమందిర్ పాఠశాల హెచ్ఎం జుమ్మిడి నగేశ్, ఆచార్యులు సాయికుమార్, కోవ లక్ష్మణ్, నవ్య, సూరం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 27 : లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో బుధవారం మాత శిశు హాస్పిటల్లో దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బాలాజీ, జిల్లా నాయకులు సిరిపురం శ్రీనివాస్, కార్యదర్శి పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి కే.రామస్వామి, ఉపాధ్యక్షుడు బాల్ మోహన్, రీజియన్ చైర్మన్ డా.సుగుణాకర్ రెడ్డి, సీ.సంపత్, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రాణి

మాట్లాడుతున్న మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రాణి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 27 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రాణి సూచించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా సమాఖ్య సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బందితో పాల్గొని మాట్లాడారు. మహిళలు వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి స్వతాహాగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగడమే మహిళా సాధికారత అని తెలిపారు. మహిళలపై జరిగే హింసల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఇళ్లల్లో జరిగే హింసలు, బయట ఎదురయ్యే హింసలు, అత్యాచారాలు ,పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక, శారీరక, మానసిక, ఆర్థిక పరమైన వేధింపులకు లోనైనప్పుడు వారు ఆందోళన చెందకుండా ధైర్యంగా ముందుకు వచ్చి వారి సమస్యను చెప్పుకుని పరిష్కరించుకునేలా ప్రతి మహిళా ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. సమస్య చెప్పుకోడానికి ఉమెన్స్ హెల్ప్ లైన్ నంబర్ 181 ఉందని తెలిపారు. అంతేకాకుండా వారు కుటుంబ బాధ్యతలతోపాటు వారి ఆరోగ్యం కూడా చూసుకోవాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఆడపిల్ల అని తెలియగానే అబార్షన్ చేపించుకోవడం చట్టరీత్యా నేరమని, దానికి బాధ్యులైన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షుడు శ్రీదేవి, కోశాధికారి అన్నపూర్ణ, డీపీఎంలు అన్నాజీ, యాదగిరి, సారయ్య, యశోద, ఏపీఎం మహిత, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో 96.3 శాతం పోలింగ్

- ఏరియాలో ప్రశాంతంగా సింగరేణి ఎన్నికలు

రెబ్బెన, డిసెంబర్ 27 : బెల్లంపల్లి ఏరియాలో బుధవారం జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో 96.3 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఏరియా రిటర్నింగ్ ఆఫీసర్ కేజే మహంతి తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో పీఎంఈ సెంటర్ గోలేటి డిస్పెన్సరీ, బీపీఏఓసీపీటూ క్యాంటీన్, ఖైర్‌గూడ ఓసీపీ ఈపీ ఆపరేటర్స్ రెస్ట్‌హాల్, గోలేటి సీహెచ్‌పీ క్యాంటీన్, బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి గోలేటిటౌన్‌షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో కౌటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి ఏరియాలో మొత్తం 996 మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 959 మంది కార్మికులు ఓటును వినియోగించుకున్నారు. 96.3 శాతంగా పోలింగ్ నమోదు అయింది. పీఎంఈ సెంటర్‌లో 185 మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 180 మంది కార్మికులు ఓటును వినియోగించుకున్నారు. బీపీఏఓసీపీటూలో 96 మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 93మంది కార్మికులు ఓటును వినియోగించుకున్నారు. ఖైర్‌గూడ ఓసీపీలో 533 మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 512 మంది కార్మికులు ఓటు వినియోగించుకున్నారు. గోలేటి సీహెచ్‌పీలో 104 మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 100 మంది కార్మికులు ఓటును వినియోగించుకున్నారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో 78మంది కార్మికులు ఓటు కలిగి ఉండగా 74 మంది ఓటును వినియోగించుకున్నారు. ఏరియాలోని పోలింగ్ బూత్‌లను రిటర్నింగ్ ఆఫీసర్ మహంతి, ఎల్ఈవో జగదీశ్, ఏరియా జీఎం రవిప్రసాద్, ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, సెక్యూరిటీ అధికారి వరప్రసాద్‌లు సందర్శించి సమీక్షించారు. ఇంటెలిజెన్స్ సీఐ కుమారస్వామి పోలింగ్ సరళిపై ఆరా తీశారు. రెబ్బెన సీఐ నరేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు చంద్రశేఖర్, మహేందర్, సాగర్‌లు బందోబస్తు నిర్వహించారు. ఏరియా పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీనియర్ పీవో మండల శ్రీనివాస్, ఐఈడీ అధికారి ఉజ్వల్‌కుమార్ బెహరాలు పర్యవేక్షించారు.

ఖైర్‌గూడ ఓసీపీలో ఓటు వేయడానికి క్యూలో నిలుచున్న కార్మికులు

రెబ్బెన: గోలేటి సీహెచ్‌పీలో ఓటును వినియోగించుకున్న పీడీఎఫ్ మహిళా కార్మికులు

దరఖాస్తు చేసుకోవాలి

వాంకిడి,డిసెంబర్ 27 :18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లు ఓటుహక్కు కోసం ఈనెల 31వ తేదీ లోపు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రహీమొద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి1 నాటికి 18సంవత్సరాలు, నిండిన యువత ఓటు నమోదు కోసం మీసేవ కేంద్రాల్లో ఆధార్‌కార్డు,టెన్త్ మెమోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 6న కొత్త ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో విడుదల చేస్తామని పేర్కొన్నారు.

బస్సుల్లో ప్రత్యేక సీట్లు కేటాయించాలి

కాగజ్‌నగర్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్స్ కోసం పది సీట్లు రిజర్వు చేయాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు పూర్ణచందర్‌రావు, నారాయణ, రమణయ్య, ఎల్లాగౌడ్, వాహబ్, మూర్తి, దేవయ్య తదితరులు గురువారం తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కావడంతో బస్సుల్లో నిలబడే శరీరక శక్తి ఉండదని సీట్లు రిజర్వు చేయాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాయనున్నట్లు పేర్కొన్నారు.

'ప్రజాపాలన' పకడ్బందీగా నిర్వహించాలి

- మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మహేందర్

కెరమెరి: సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మహేందర్

కెరమెరి, డిసెంబర్ 27 : గురువారం నుంచి ప్రారంభమయ్యే ప్రజాపాలన సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మహేందర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి వెంటనే సంబంధిత యజమానికి రసీదు ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చిందని, 500లకే వంట గ్యాస్, తెల్లరేషన్ కార్డుదారులకు నెలకు 2,500, 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహల నిర్మాణం కోసం 5లక్షల ఆర్థికసాయం, చేయూత పథకం, రైతు భరోసాతో పాటు భూ సమస్య, తాగునీరు వంటి ఇతర సమస్యలున్నా ఫిర్యాదు తీసుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి, కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్, ఆశ, సీసీ, టీఏ, ఎఫ్ఏ, వీవోఏల సహకారం తీసుకోవాలని సూచించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందరూ జీపీల్లో అందుబాటులో ఉండి ఎలాంటి లోటు ఏర్పడకుండా చూడాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

- నేటి నుంచి 'ప్రజాపాలన'

కాగజ్‌నగర్, డిసెంబర్ 27: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో ఈ నెల గురువారం నుంచి 6జనవరి 2024 వరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

- రెబ్బెన మండలంలో..

రెబ్బెన, డిసెంబర్ 27:మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించు ప్రజాపాలన కార్యక్రమాన్ని మండ లంలోని అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వ హించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పలు సలహాలు సూచనలు చేశారు. ప్రజా పాలన విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ సమీర్, ఎం పీడీవో పరికిపండ్ల శ్రీనివాస్, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంపీవో అంజాద్‌పాషా, ఎంఈవో వెంక టేశ్వరస్వామి, ఎపీఎం రాజ్ కుమార్, ఎపీవో బుచ్చన్న, ఏఈ ఇమ్రాన్, ఏఈవో లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

- ప్రజాపాలన గ్రామసభల వివరాలు:

మండలం లోని 24 గ్రామ పంచాయతీల్లో గురువారం నుంచి ప్రతి రోజూ ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సమీర్ ఆధ్వర్యంలోగ్రామసభలు నిర్వ హిస్తామని స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ తెలిపారు. గురు వారం వంకులం, నవేగాం, రాంపూర్, ఇంది రానగర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు, 29న ఖైర్‌గాం, కొండపల్లి, నారాయణపూర్, గంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు, 30న నంబాల, ధర్మారం, ఖైర్ గూడ, పులికుంట గ్రామపంచాయతీ కార్యాల యాలు, జనవరి 2న కిష్టాపూర్, జక్కులపల్లి, తక్కలపల్లి, రోళ్ల పహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, 3న పాసి గాం, లక్ష్మిపూర్, తుంగెడ, మదావాయిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, 4న రెబ్బెన, గోలేటి, రాజారం, కొము రవెల్లి జీపీ కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో మండల టీం ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

- ప్రజాపాలనపై నిర్లక్ష్యం చేయవద్దు

దహెగాం,డిసెంబర్27: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న ప్రజాపాలన కార్యక్రమంపై నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా చేయాలని తహసీల్దార్ దామెర కవిత, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్‌లు సూచించారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న ప్రజాపాలన కార్యక్రమంపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుం చి 8రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజాపాల న కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో విజయవంతం చేస్తామని వారు తెలిపారు. ఈ సమీ క్షలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- దరఖాస్తుల స్వీకరణకు సర్వం సిద్ధం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 27: గురువారం నుంచి ప్రజాపాలన ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 15 మండలాలు ఉండగా 365 గ్రామపంచాయతీలు, వార్డులు1,56,012 గృహ యజమానుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీని కోసం 1,335 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు.

- బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, డిసెంబర్ 27 : ప్రజాపాలనను విజయవంతం చేయాలని జిల్లా ఉద్యానవన, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్ కోరారు. ఇందు కోసం బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా శాఖల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సర్కారు ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలుపై గురువారం నుంచి మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు భూమేశ్వర్, ఎంపీడీవో మాధవి, ఎంపీవో రమేశ్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో చంద్రయ్య, ఐకేపీ ఏపీఎం భద్రయ్య, కార్యదర్శులు, ఏఈవోలు సిబ్బంది పాల్గొన్నారు.

- సిర్పూర్(టీ) మండలంలో..

సిర్పూర్ (టీ), డిసెంబర్ 27: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నుంచి జరుగబోయే ప్రజాపాలనపై మండల ప్రత్యేకాధికారి డీఎల్పీవో రమేశ్‌బాబు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ, అభయ హస్తం 5 గ్యారెంటీల అమలుపై పంచాయతీ కార్య దర్శులు, ఐకేపీ, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది తదితర శాఖల శిక్షణలో భాగంగా సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీవో రాజే శ్వర్, వైస్ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీ సోహెల్ అహ్మద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిర్పూర్ (టీ) : సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రమేశ్ బాబు

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 27: ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆల్ డ్రైవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చాపిడి సురేశ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ క్ వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని వారికి నెలకు 15 వేల రూపాయల జీవన భృతి కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు రాజు, మహేశ్, స్వరాజ్, సంతోష్, రామ్ చందర్, రమేశ్, హుస్సేన్, బాలు, లక్ష్మణ్, భీంరావ్, గోవిందరావ్ తదితరులు పాల్గొన్నారు.

500 గ్రాముల గంజాయి పట్టివేత

నిందితుడి అరెస్ట్‌ను చూపుతున్న పోలీసులు

కెరమెరి, డిసెంబర్ 27: మండలంలోని లక్మాపూర్ గ్రామంలో బుధవారం టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు చేపట్టారు. టాస్క్ ఫోర్స్ ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించగా రాథోడ్ విజయ్ ఇంట్లో 500 గ్రాముల గంజాయి లభ్యమైంది. ఈ మేరకు నిందితుడిని అదుపులో తీసుకొని కెరమెరి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా ఎస్ఐ గుంపుల విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

వివేకానంద చౌక్ వద్ద నగర సంకీర్తన చేస్తున్న అయ్యప్ప దీక్షాపరులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 27: అయ్యప్ప స్వామి మండల మహాపడిపూజను పురస్కరించుకొని అయ్యప్ప స్వాములు బుధవారం పట్టణంలో నగర సంకీర్తన చేపట్టారు స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి పట్టణంలోని పురవీధుల గుండా అయ్యప్పస్వామి ఆలయం వరకు నగర సంకీర్తన చేపట్టారు. అయ్యప్పస్వామి సంకీర్తన ఆయా పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు నగేశ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమ్మెల్యే కోవలక్ష్మి కూతురు సిర్పూర్ (యు) జడ్పీటీసీ కోవ అరుణ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భర్త సోనేరావు, తనయుడు సాయినాథ్, గురు స్వాములు నళిని మోహన్, దూడల అశోక్, కాంద్రే కిషన్, మడావి శ్రీనివాస్, రాజబాబు వెంకట్ గౌడ్, వేణుగోపాల్, వినయ్ రవీందర్‌రెడ్డి, బాలరాము తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థికసాయం

బాధితులకు రూ.33 వేల నగదును అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

కౌటాల, డిసెంబర్ 27 : మండల కేంద్రానికి చెందిన దుర్గ అనే ఏఎన్ఎం ఇటీవల మృతి చెందడంతో అనాథలైన వారి పిల్లలకు బుధవారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు రూ.33 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. దుర్గ భర్త ఇంతకు ముందే మృతి చెందడంతో దుర్గ చింతలమానేపల్లి కేజీబీవీలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తూ తమ ఇద్దరు పిల్లలతో జీవిస్తున్నది. ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందడంతో వారి పిల్లలు ప్రణయ్, ప్రణీత ఇద్దరు అనాథులయ్యారు. దీనిపై స్పందించి టీఎస్‌యూటీఎఫ్ నాయకులు వారిని పరామర్శించి వారికి ఆర్థికసాయం అందించినట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందూరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఊషన్న, దుర్గయ్య, సఫల్, అనిత, కేజీబీవీ ఉపాధ్యాయులు పవిత్ర, శిరీష పాల్గొన్నారు.

ధాన్యం క్వాలిటీని పరిశీలించిన అధికారులు

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎఫ్‌సీఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 : జిల్లాలోని జైపూర్, భీమారం, చెన్నూర్ మ